Regd. No. H/NL 13          ఏడిప్రతి 40 పైసలు          శుక్రవారం 8-11-74

కౌసా +
చెంబామందు సేవించండి, ఆయాసము వెంటనే నివారణయగును, శ్వాస క్రియ తగ్గిపోయి హాయిగా నుండును. ఇసినోఫీలియా' కు చాలామంచిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలముకలిగించు అత్యుత్తమ ఔషధము వెల: 200 మిలీ రు 4-75
ఏ. యస్. ఫార్మా
రాయాజీవీధి - నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 46          సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి          సంచిక 45

అన్ని రకములైన ఫ్యాన్సీవస్తువులకు
సందర్శించండి
ఉమామందిర్
ఫ్యాన్సీస్
ట్రంకురోడ్డు
నెల్లూరు

# మునిసిపల్ ఎన్నికలు వాయిదాపడినట్లేనా?

కొందరు పెళ్ళి పెద్దరికం వహించారు; కొందరు పెళ్ళి కొడుకులుగా ముస్తాబయ్యారు; కుంకుమభరిణ ఎత్తుకొని పేరంటానికికూడా బయలుదేరారు – ఇంతలో ముహూర్తం వాయిదాపడవచ్చుననే వార్త వచ్చింది. కొందరు హతాశులయ్యారు; కొందరు యిది మంచిదేలే అని లోలోన సంతోషపడ్డారు.

మునిసిపల్ ఎన్నికలు డిసంబరులో జరగవని, మే నెలవరకు వాయిదాపడవచ్చుననే వదంతి సుడిగాలివలె వ్యాపించింది. దాంతో ఎన్నిక సన్నాహాలన్నీ ఎక్కడికక్కడ చప్పబడ్డాయి.

అధికారయుతంగా యింకా ఎట్టాంటి ప్రకటనారాలేదు. కాని వాయిదా మాత్రం నిజమేనంటున్నారు. ఆఖరక్షణంలో ఈ మార్పుకు కారణమేమిటో తెలియడంలేదు. ఓటర్లుగా కొత్తగాచేరేవారి ప్రవాహం ఎక్కువగా వుందని, వాళ్ళందరినీ చేర్చుకోడం, లిస్టులు ప్రకటించడం, ఎన్నికలు జరపడం డిసెంబరులోగా అయ్యే

### పరిశీలకుడు

పనికాదని, అందువల్ల మేనెలవరకు వాయిదా వేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. మొన్న తిరుపతిలో జరిగిన మునిసిపల్ కమీషనర్ల సమావేశంలో మంత్రి శ్రీ వల్లా సుబ్బరాయుడుకూడా వాయిదా పడవచ్చునని చెప్పారట. ఇంకా క్యాబినెట్ నిర్ణయం జరగలేదని, కాని తప్పక వాయిదాపడతాయని చెప్పినట్లు తెలుస్తున్నది.

ఎట్లనయితేనేమి, వాయిదా పడడం మాత్రం ఖాయమనే అనుకోవచ్చు. అట్లనే యిది అన్యాయమనీ చెప్పవచ్చు. ఓటర్ల లిస్టు తయారుకాదనేది అర్థంలేని మాట. డిసెంబరులో ఎన్నికలు జరపదలచినపుడు, సకాలంలో కొత్త ఓటర్ల చేరికకు, లిస్టులతయారీకి ప్రభుత్వం సిద్ధంకావలసింది. సిద్ధంకాలేనపుడు, ఎన్నిక ప్రయత్నాలు ప్రారంభించకుండా వుండవలసింది. కొండంత రాగంతీసి తుమ్మెదగపదంపాడడం వెర్రిగావుంది. కొందరు వూహించడం ఎన్నికల వాయిదాకు ఓటర్లలిస్టు వంటివి కారణాలేకాదు; ప్రబలమైన రాజకీయ కారణం ఏదైనా వుండితీరాలని కొందరి వూహ. ఏ మునిసిపాలిటీల్లోనో ప్రభుత్వ వర్గీయులెవరైనా వాయిదాకు వొత్తిడి తెచ్చి వుంటారనికూడా వూహ. ఇది త్రోసివేయ తగిన వూహేమీకాదు. ఈ రోజుల్లో ఇటువంటి ధోరణులు సర్వసాధారణం.

కాని ఇంతకాలం స్పెషల్ ఆఫీసర్ల అధీనంలో వుండిన తర్వాతకూడా, మునిసిపాలిటీలను ప్రజాప్రతినిధుల అధీనం చేయలేకపోవడం సమర్థనీయంకాదు. ప్రజాప్రతినిధులయితే స్వర్గాన్ని సృష్టిస్తారని కాదు; కాని అధికార్లకంటే మేలు. అనధికార్లయితే అడగడానికి, ఆందోళన చేయడానికైనా అవకాశముంటుంది. ఆఫీసర్లను

—కొరవ 7 వ పేజీలో

## సెక్రెటరి జనరల్‌గా పి. వి.?

సెక్రెటరీ జనరల్ అనగానే యు. ఎన్. ఓ.కి అనుకునేరు!- కాదు: అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి.

కాంగ్రెస్‌కు ఇద్దరో ముగ్గురో కార్యదర్శులుంటారు. కాని ఈసారి సెక్రెటరీ జనరల్ అనే కొత్త స్థానాన్ని సృష్టించి, హోదా కల్పించి, దానికి మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును నియమిస్తారని వార్త. కాని ప్రధాని పిలుపుమీద ఢిల్లీకిపోయి ఆమెతో మాట్లాడి వచ్చిన పి. వి., ఆమె తనకలాంటి సూచనేమీ చేయలేదన్నారట. కాని వుత్త సెక్రెటరీయో, సెక్రెటరీ జనరలో ఏదో ఒకటి అయ్యేది మాత్రం ఖాయం!

మొత్తానికి ప్రధాని పి. వి. కి పరిహారంగా పెద్ద ఉద్యోగమే యిస్తున్నది!

ఇవే మా
దీపావళి
శుభాకాంక్షలు





మా
మంజు నేతి మిఠాయి
హోటల్ మంజు
నెల్లూరు

# అమెరికాతో రష్యన్లు సంప్రతిస్తే ఆక్షేపణలేదు- మన ప్రభుత్వం మాట్లాడితే దోషం!

చుండి జగన్నాథం

కిసింగర్ వేడుక అందరికీ ఆనందాన్ని కలిగించినది-ఒక్కరికి తప్ప! ఆ ఒక్కరెవరంటే భారత కమ్యూనిస్టుపార్టీ! అమెరికా విదేశాంగమంత్రితో చర్చించి, స్వదేశానికి హానికరంగా రీతిగా ఒప్పందాలు చేసుకోడానికి మన కేంద్ర ప్రభుత్వానికి ఆ పార్టీ పర్మిషన్ ఇచ్చిందని పాఠకులెరుగుదురు. పిమ్మట అంతరంగికమైన సంప్రదింపులలో ఆ పార్టీలో ఏమి గొడవ జరిగిందో ఏమో తెలియదు. అమెరికా మంత్రి రాగానే ప్రదర్శనలు చేసినారు. ఆయన సంప్రదింపులు ముగించుకుని వెళ్ళిన తర్వాత అమెరికా వైఖరిలో మౌలికంగా మార్పేమీలేదు గనక అమెరికా మంత్రి రాకడకు-పోకడకు, వారి దృష్టిలో, ప్రాముఖ్యం ఏమీలేదు.

ఐతే, అటువంటి అమెరికన్లతో రష్యన్లు సంప్రదింపులు జరిపి, కలహం నాస్తి అని ఉభయులు తీర్మానించుకున్నప్పుడు ఆక్షేపించనివారు మన ప్రభుత్వం అమెరికన్లతో మంచి సంబంధాలను పెంచుకుంటే వచ్చిన దోషమేమిటో మనవంటి సామాన్యులకు అర్థం కావడంలేదు.

మన కేంద్ర ప్రభుత్వంతో, ఆ ప్రభుత్వాన్ని నడిపించే కాంగ్రెసుపార్టీతో విభేది పాత్ర కొంత వున్నప్పటికీ, పోరాటంకూడా వున్నది. ఐతే ఆ పోరాటం క్రియారూపం దాల్చదు. అది వాగ్యుద్ధంవరకే పరిమితం. ఉదా:- వారిపార్టీ వారపత్రిక 'న్యూఏజ్'



కిసింజర్

(27 అక్టోబర్ 1974)లో పార్టీ కార్యదర్శి గావించిన ప్రకటన పడినది; అందులోని ఈ వాక్యాన్ని గమనించండి: "ఇందిరా గాంధి ప్రభుత్వపు ప్రజావ్యతిరేక చర్యలను ఎదిరించడంలో మేమెవ్వరికీ తీసిపోము. ఆ రంగాన పోరాటం సాగిస్తూనే వున్నాము."

ఇంకా వినండి: 'మనుషుపు ఆదరణీయులైన నాయకులు చెబితే, మార్గం చూపితే ప్రజలు అనుసరించేవారు. అట్టి అనుసరణకు కాంగ్రెసుపార్టీ ప్రతిబింబంగా వుండేది. ఇప్పుడది స్వర్గం.'-లింక్ (27 అక్టోబర్ 1974). ఈ వారపత్రిక భారత కమ్యూనిస్టుపార్టీ అభిప్రాయాలను బలపరచే పత్రిక.

అందువలన మనం ఊహించుకోవలసిన దేమనగా- భారత కమ్యూనిస్టుపార్టీ దృష్టిలో ఇందిరాగాంధి ప్రభుత్వం ప్రజావ్యతిరేకి; అమెరికా ప్రభుత్వం ప్రపంచ ప్రజావ్యతిరేకి; దానివలలో ఇందిరాగాంధి ప్రభుత్వం పడడం దేశానికి, లోకానికి హానికరం. ఇక, సోవియట్ యూనియన్ అంటారా? అది బలమైనది, శుద్ధమైనది, ప్రజల ప్రతిబింబం గనక అది అమెరికా టక్కుటమారాలకు లొంగదు; ప్రపంచ శాంతి కోసం, ఆ శాంతి సమయంలో ఇతర శక్తులు బలపడడం కోసం రష్యా నాయకులు అమెరికా నాయకులతో మంచి

-తరువాయి 10వ పేజీలో

# ఉన్నాలాయు-

జన్మదిన శుభాకాంక్షలు

## రంగాగారి సేవ, శీలం గుర్తింపబడేరోజు రాకపోతుందా?

నిన్న (నవంబరు 7) ఆచార్య రంగా జన్మదినం. 75వ సంవత్సరంలో ప్రవేశించారాయన. ఎందరు దారిపోయినా, ఎందరు దూరమైనా వ్యక్తిగతంగా ప్రేమ, పూజ్యభావం కలిగినవారు అసంఖ్యాకంగా వున్నారు కాబట్టి, రంగాగారి జన్మదినాన్ని మాత్రం గొప్పగానే జరుపుతుంటారు. యావైవిక్త సేవాత్యాగమయజీవితంలో రంగాగారికి మిగిలిందదే - ప్రజాభిమానం. ఏనాడూ అధికారాన్ని ఎరుగనిరంగా, ఈనాటికీ ప్రజల గుర్తింపులో, జ్ఞాపకంలో వున్నాడంటే, స్వార్థంలేని ఆయన సేవా జీవితమే కారణమనిపిస్తుంది.

ఎవరెవరో పైకివచ్చారు. ఎందుకూ కొరగానివారుకూడా పదవులలంకరించారు. స్వాతంత్ర్య పోరాటం వారికి తెలియదు, సేవలేదు, త్యాగం ఎరుగరు, రాజకీయ విశ్వాసాలులేవు, వ్యక్తిత్వంకూడా తెలియనంతటి అనామకులు అందలాలెక్కారు. అన్నీవున్న రంగా; అత్యున్నతస్థలో లేని నీతినిజాయితీలున్న రంగా వెనుకబడిపోయాడేమి? ఎవ్వరికీ పనికిరాకుండా పోయాడేమి? సేవామయము, ప్రతిభా పూర్వకమైన ఆయన జీవితం అడవిని కాచిన వెన్నెలైపోయిందేమి? -అనే మీమాంస, వేదన నాలో ఎప్పుడూ పని చేస్తుంటాయి. రాజకీయవాది జీవితానికి పరా



కాష్ఠ పదవే అనేవాదాన్ని పొప్పుకుంటే, రంగాగారి జీవితము, అనుభవము, ప్రతిభ అన్నీ వృథా అయిపోయాయేమో అనిపిస్తుంది.

ఆయనకు కొన్ని విశ్వాసాలున్నాయి;

—తరువాయి 8వ పేజీలో


దీపావళి శుభాకాంక్షలతో

# నవయుగ ఫైనాన్షియర్స్ ఫోన్: 727

15/144 జేమ్సుగార్డన్, నెల్లూరు

మా బెనిఫిట్ సేవింగ్స్ స్కీములో సభ్యులుగాచేరి ఆకర్షణీయమైన 136 బహుమతులు పొందండి.

భాగస్తులు—

1. శింగంశెట్టి కోటేశ్వరరావు
   రైస్ అండ్ జనరల్ మర్చెంట్ - శ్రీ ఫర్టిలైజర్స్, కావలి, ఫోన్: 94.
2. కొండూరు దశరథరామిరెడ్డి M. A.
   నవయుగ ఫర్టిలైజర్స్ - నెల్లూరు.
3. లేబూరు క్రిష్ణారెడ్డి
   చాముండేశ్వరి ఫర్టిలైజర్స్ - నెల్లూరు, ఫోన్: 1341
4. కోణిదిన క్రిష్ణయ్యచౌదరి
   నవయుగ ట్రేడర్స్ - నెల్లూరు, ఫోన్: 1001
5. అమర్తలూరు నారాయణరావు
   నవయుగ ట్రేడర్స్ - నెల్లూరు, ఫోన్: 1197
6. పేమూరు రామిరెడ్డి
   వ్యవసాయం - దంపూరు
7. నాగులపాటి రామమోహన్‌రెడ్డి
   వ్యవసాయం - కలివెలపాళెం, ఫోన్: 919
8. కొండూరు ఆదిశేషారెడ్డి
   వ్యవసాయం - గంగపట్నం.
9. దబ్బుల వెంకటరమణారెడ్డి
   వ్యవసాయం - దంపూరు.

నవయుగ ఫైనాన్షియర్స్‌లో మీ చిన్న మొత్తపు ఆదాయాలు పొదుపుచేసుకొని లాభపడండి.



స్టేట్ బ్యాంకు సూపర్‌వైజింగ్ ఆఫీసర్ల మహాసభలో ప్రసంగిస్తున్న ఆలిండియా ఫెడరేషన్ ప్రెసిడెంటు పి. కోటయ్య; సభాధ్యక్షులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి; ప్రెసిడెంటుకు పూలమాలవేసి, నివేదిక అందిస్తున్న నెల్లూరుస్టేట్‌బ్యాంకి ఏజంటు వి. రామమూర్తి, రీజనల్ సెక్రెటరి వి. శ్రీరామచంద్రమూర్తి

# స్టేట్‌బ్యాంకు వార్తలు

★ నెల్లూరులో ఆఫీసర్ల సమావేశం

★ కొత్తబ్రాంచి: చూపులు ఇందుకూరుపేట; మేపులు కొత్తూరు!

స్టేట్‌బ్యాంకియొక్క [illegible] భాషలో నెల్లూరు రీజియన్, మన సాధారణభాషలో అయితే నెల్లూరు, చిత్తూరు, ఒంగోలు జిల్లాల కిందికి చెందిన స్టేట్‌బ్యాంకు అధికారులు 27 తేది జి. వ. హాల్లో ఒక విద్యాగోష్ఠి మాదిరిది జరిపారు. మూడు జిల్లాల్లో హెచ్చుతక్కువ 175 మంది సభ్యులున్న స్టేట్‌బ్యాంక్ సూపర్‌వైజింగ్ ఆఫీషియల్స్ అసోసియేషన్ పెత్తనం క్రింద జరిగిన ఆ సదస్సులో దాదాపు 120 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. నెల్లూరులో ఇట్లాంటి సెమినార్ జరగడం, ఇంతటి కలకలం ఇదే తొలిసారి.

సదస్సును డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షించారు; మంత్రివర్యులు శ్రీ రేబాల దశరథరామిరెడ్డి ప్రారంభించారు; నెల్లూరు స్టేట్‌బ్యాంకు బ్రాంచి మేనేజరు శ్రీ వి. రామమూర్తి స్వాగతించారు.

బ్యాంకులకు సంబంధించి ప్రాథమిక అసమానతలు జాస్తిగా వున్నాయట. రాష్ట్రాలమధ్య తేడా లేగాక, ఒక్కో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలమధ్యకూడా బోలెడన్ని తారతమ్యాలున్నాయి. వాటిని ఎత్తిచూపడమే ఈ సెమినార్ ముఖోద్దేశమట. సదస్సు విశేషాలకుముందు, కమర్షియల్ బ్యాంకులు, వాటి కథా కమామీషు కొంచెం చూస్తాం--

దేశంలో పదివేలమందికొక కమర్షియల్ బ్యాంకు వుండాలన్నది ప్రభుత్వ పవిత్రాశయం! కానీ వాస్తవంలో సదరు

—కొరవ 8 వ పేజీలో

# జిల్లావార్తలు

## పదిహేనేళ్ళ బాలుణ్ణి పాతికేళ్ళవాడు చెరిచాడు!

ఆశ్చర్యపడకండి; మగవాడు మగ పిల్లవాణ్ణే 'మానభంగం' చేశాడు. కామ కావరం పెరిగి, కన్నుమిన్నూ కనిపించని పశువుల్లా అబలలు, అమాయికలు అయిన స్త్రీలను చెరచడం వింటున్నాం, ఈసడించుకుంటున్నాం. కానీ ఈ విపరీత మానభంగోదంతాన్ని ఏమనాలో, దీనికి పాల్పడిన పాతికేళ్ళ యువకుణ్ణి ఏపేరుతో పిలవాలో మీరే తేల్చిచెప్పండి

ఎక్కడోకాదు; మన బుచ్చిలోనే! ఎప్పుడోకాదు; మొన్న 21 తేది రాత్రి! సిమెంట్‌రోడ్డుప్రక్కన విజయ బన్‌పార్లర్ అని ఒక బన్‌షాపు అంగడుంది. అది పంచాయితీ సభ్యుడు మిట్టదొడ్డ వరదయ్యది. అందులో పదిహేనేళ్ళ పిల్లవాడొకడు పనిచేస్తున్నాడు. వాడు పగలంతా అంగట్లో పనిచేసి, రాత్రిళ్ళు అక్కడేపడుకుంటాడు.

21 తేది రాత్రి మొదటాట వదలిపెట్టారు. జనసమ్మర్దం కాస్త పల్చబడింది. ఆ పిల్లవాడు యథాప్రకారం అంగట్లో పడుకుని నిద్రపోతున్నాడు. బుచ్చికిచెందిన షేక్ ఖాదర్ బాషా అనే పాతికేళ్ళ యువకుడు దొంగతాగివచ్చి పిల్లవాణ్ణి నిద్రలేపి, బలవంతంగా లాక్కొని వెళ్ళాడు. మహేంద్రా సినిమాహాలు సమీపంలోవున్న పశువుల కొట్టాంలోకి తీసుకెళ్ళి, తన్ని, కొట్టి, కొరికి, నోరుమూసి నానాభయపెట్టించాడు; వాణ్ణి 'మానభంగం' చేశాడు. పిల్లవాడు పాపం నిస్సహాయస్థితిలో, బిత్తరపోయి, ఆ అమానుష, అసహజ లైంగిక క్రియకు గురయ్యాడు.

తర్వాత ఏడుస్తూ, [illegible] కొట్టుకుంటూ వెళ్ళి తన అంగడి యజమానికి చెప్పుకున్నాడు. ఆయన పోలీసు రిపోర్టివ్వడం, పోలీసు ఒకటి రెండు రోజులు గాలించి ఆ రసికుణ్ణి అరెస్టు చేయడం జరిగింది. 26 తేది అతణ్ణి కోవూరు మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చారు. ముద్దాయి బెయిల్ కోరాడు; కోర్టు తిరస్కరించింది.

ఈ రసికాగ్రేసరుడు షేక్ ఖాదర్ బాషా టాక్సీ డ్రయివరట; వివాహితుడట. అతడు [illegible] ఆడవాళ్ళమీద పడి అగం చేయడం చీవాట్లు తింటుండడం అతనికి మామూలేనట. ఆ రాత్రికూడా [illegible] పండ్లు అమ్ముకునే ఒక్కని తరుముకొని, విఫలమనోరథుడై కామాతురత తీర్చుకోడానికి కడకీ కూటికి పాల్పడ్డాడు!

అసహజ లైంగికానందాన్ని కోరే ఈ 'హోమోసెక్సువల్స్' అమెరికాలాంటి తెగ బలిసిన దేశాల్లో విపరీతంగా వుంటారట. మనదేశంలో కూడా సమృద్ధిగానే వున్నారట కాని, మరీ యింత బరితెగించి, [illegible] పోసిన ఆంబోతు మాదిరి రోడ్లమీద విహరించే వారు అరుదు. పైగా ఈ అసహజ లైంగిక క్రీడలు పరస్పరాంగీకారంతో జరుగుతుంటాయట. ఇట్లాంటి కర్కశ మానభంగాలన్నవి మనమింతదాకా ఎక్కడా వినలేదు.

బుచ్చి సిమెంటురోడ్డుప్రాంతం రౌడీజానికి పెట్టింది పేరుగా తయారవుతూంది. ఇట్లాంటి సిగ్గుమాలిన సంఘటనల్లో స్థానికులు పలుకుబడిన్ని వహించి సర్దుబాటుచేసే ప్రయత్నాలకు దిగకుంటే ఊరికి ఉపకారం చేసినవారవుతారు.

—కొరవ 11 వ పేజీలో



ఇందుకూరుపేట స్టేట్‌బ్యాంకి బ్రాంచికి ప్రారంభోత్సవం జరుపుతున్న ఎం. ఎల్. సి. గునుపాటి రామచంద్రారెడ్డి. చిత్రంలో ఎడమవైపు నెల్లూరుబజారుబ్రాంచిఏజంటు ఎ. శ్రీనివాసులు (నల్లకోటు), కుడివైపు ఇందుకూరుపేట బ్రాంచి మేనేజరు రామకృష్ణ (అద్దాలు)




## బంగారు పంటల రహస్యం!

మీ పొలంలోని వరిపైరు బంగారుపంట పండాలంటే రహస్యమేమిటో తెలుసా?

విత్తనాలుకాదు; ఎరువులుకాదు; కృషికూడా కాదు--

సకాలంలో సస్యరక్షణ చర్యలే కీలకం!

తెగులు మనకంటికి కనపడేసరికే కొంతనష్టం జరిగిపోయివుంటుంది—

అందువల్ల ముందు జాగ్రత్తగా మందులు చల్లడం ఎప్పుడూ మంచిది

వరి తెగుళ్ళకు అవసరమైన అన్ని మందులూ మావద్ద వున్నాయి

| పొడిరూపంలో | ద్రావణరూపంలో |
|---|---|
| బి. హెచ్. సి 5%, 10% | ఎండ్రిన్, ఆల్డ్రిన్, |
| డి. డి. టి. 5%, 10% | మలాథియాన్, |
| మలాథియాన్ 2%, 4%, 5% | ఎండోసల్ఫాన్, |
| ఎండోసల్ఫాన్ 4% | డి. డి. టి. |

ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రాడక్ట్స్ (ప్ర) లిమిటెడ్

నెల్లూరు-2 (ఫోన్ : 67)

# జి. ప. సమావేశం-చల్లారిన ఆవేశం!

ఆవేశం, ఆక్రోశం వల్లారందే ఆలో చన పారదంటారు. ఐతే రాజకీయాల్లో నలిగేవాళ్ళు అందు కతీతంగా, తామరాకు మీద నీటిబొట్టుమాదిరి వుండాలట. కానీ ఎంత రాజకీయనీపుణులైనా వాళ్ళూ ఉప్పు పులుసుతినే మానవమాత్రులే గనుక అప్పు డప్పుడూ కొంచెం శీస్తారవుతుండడం, తప్పిబ్బు కావడం సహజమే!

మన జి. ప. చైర్మన్ శ్రీ మేగోరె న్యతహాగా బెక్కు చెదరని విక్రమార్కుడే; మిన్నువిరిగి మీదపడ్డా సుఖంగా కునుకు తీసి లేచేవాడే! ఐనా ఎందువల్లనో ఆనం వెంకటరెడ్డి గారి మంత్రిత్వంతోమటుకు కొంచెం ఆటుయిటుయినట్లున్నాడు. వెంకట రెడ్డి మంత్రిత్వం మేగోరెకు కలిసొంగిన వెలగపండు కావడం ఆశ్చర్యం కాదను కోండి; ఐనా దిగమింగుకుని సాదాగా వుండాల్సింది; మంత్రిగా వెంకటరెడ్డి నెల్లూ రికి మొదటిదఫా వచ్చినప్పుడే సంప్ర దాయానుసారం జి. ప. కు పిలవాల్సింది. ఐతే అది జరగలేదు. సన్మానం సంగతి దేవుడెరుగ్గానీ, కనీసం సమావేశమైనా ఏర్పాటు చెయ్యలేదు.

వెంకటరెడ్డిగారి రెండవరాకకు మేగోరె కొంచెం కుదుట పడ్డట్టున్నాడు. మొన్న 6 వతేది జి. ప. సమావేశం ఏర్పాటుచేసి, నరిపాటిగా వెంకటరెడ్డి, రేబాల దశరథ రామరెడ్డిగార్లను వేదిక మీద కూర్చో బెట్టాడు. కొత్తకలెక్టరు శ్రీ ఎం. వి. ఎస్. ప్రసాదరావు జి.ప.స మావేశంలో దర్శన

మా విలేఖరి

మివ్వడంకూడా అదే తొలిసారి.

సాధారణంగా ఏ మంత్రిపుంగవు డొచ్చినా జి.ప చేసేహంగామా ఆర్భాటాలు ఈసారిలేవు. సాదాగానే జరిగిపోయింది.

వెంకటరెడ్డిగారు నెల్లూరికి బయలేర్తూ 'సోమశిల విషయం ఏంచెప్పమని సెలవు'? అని ముఖ్యమంత్రి నడిగారట. ఆయన అభయహస్తమిచ్చి, 'బ్రహ్మాండంగా చెప్పు' - అన్నాడట. బ్రహ్మాండమంటే అర్థం తెలీదీ విలేఖరికి. పి. జి. సెంటర్ కర్నూల్లో పెట్టి, కోర్సులు కడప, నెల్లూ ర్లలో పెడ్తారనే మాటవచ్చిందని; అట్లా జరక్కుండా సెంటర్నే సాధించుకుందామని వెంకటరెడ్డిగారు ధైర్యం చెప్పారు. రాజకీయ వర్గాలెట్లావున్నా, సమస్యలమీద సమష్టిగా పనిచేస్తాం; సమస్యనుండి రాజకీయ విభే దాలను దూరంచేస్తాం - అన్నారు వెంకట రెడ్డిగారు.

ఆర్. డి. ఆర్.-పరిశ్రమలకు సంబం ధించి 15 శాతం సబ్సిడీ మనకొచ్చే అవ కాశం లేదన్నట్టే తేల్చారు. పి. జి. సెంటర్ విషయంలో పార్లమెంటు సభ్యుడు జనార్దన రెడ్డి చాలా కృషిచేశాడని, ఐతే ఇప్పుడు వినవటం-యు. జి. సి. వారు ఒక్క సెంటరే అన్నారని, అది కర్నూలుకు పోబోతుం దంటున్నారని ఆర్. డి. ఆర్. నిరాశ ప్రకటించారు. మనజిల్లాకు ప్రభుత్వనిధులు మొత్తం 33 లక్షలు వచ్చాయని, అది చాలా తక్కువని; నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వగైరాలు ప్రయత్నించి మరికొంత ధనం సంపాదించాలని ఆయనన్నారు.

మొత్తంమీద మంత్రి వెంకటరెడ్డిగారిది ఆశావాదం; మంత్రితుల్యుడు ఆర్.డి.ఆర్. గారిది నిరాశావాదంగా అనిపించింది.

పి జి.సెంటర్నుగురించి జనార్దనరెడ్డి ఆశా వహంగా చెప్పాడు. యు. జి. సి. సెలక్షన్ కమిటీలో వైస్‌ఛాన్సలర్ డి. జె. రెడ్డి వున్నారట ఆయన రెండుసెంటర్లు వాగ్దా నం చేయించుకవచ్చారట విద్యాశాఖ సెక్రటరీ పి. జి. కోర్సులు స్థాపించాలం టున్నాడని, అందుకు యు జి. సి. సుము ఖంగా లేదని; నిర్ణయాధికారం యు జి.సి. సిండికేట్టదేకాని ప్రభుత్వానిది కాదుగనక మనకు పి.జి. సెంటర్ ఖాయం-అని బల్ల గుద్దిచెప్పాడు జనార్దనరెడ్డి.




బుచ్చిసమితిలోని అన్నారెడ్డిపాలెంఅరుంధతియపాలెంలో పెట్రోమాక్సులైటువెలుతురులో ప్రాథమిక పాఠశాల భవనానికి ప్రవేశోత్సవం జరుపుతున్న కోస్తాప్రాంత అభివృద్ధి ప్రణాళికా సంఘాధ్యక్షుడు రేబాల దశరథరామరెడ్డి. చిత్రంలో ఎడమవైపు అన్నారెడ్డిపాలెం సర్పంచ్ పులగం దశరథరామరెడ్డి, కుడివైపు ఎం. ఎల్. సి. గునుపాటి రామచంద్రారెడ్డి

కడాన కలెక్టరు ప్రసాదరావు రెండు మాటలు లాంఛనప్రాయంగా మాట్లాడారు.

వ్యసంగాల ఘట్టం తర్వాత జరిగిన స్థాయీసంఘ సభ్యుల ఎన్నిక చప్పగా చల్లగా ముగిసింది. మూడుఖాళీలు; మూడే నామినేషన్లు. ముగ్గురూ ఆనమేయులే. ఉదయగిరి, వింజమూరు సమితిరాజులు, కాశీం వెంకటరమణమ్మ నిర్వీవంగా ఎన్ని కయ్యి కూచున్నారు. మూడుస్థానాల్లో మేగోరె ఒక్కదాన్నయినా ఆశిస్తాడను కున్నారు. పైగా ఏ స్థాయీ సంఘంలోనూ లేకుండా ఖాళీగావున్న సమితి రాజులు ముగ్గురున్నారు. ఉదయగిరి, వింజమూరు, వెంకటగిరీయులు. మేగోరె పైగ్గా వుండి వుండకపోతే వెంకటగిరి సమితిరాజుకొక స్థానం లభించి వుండేదేమో! ఆనంవారు ఆప్రవృత్తియంగా మూడూ తన్నుక పొయ్యారు! అదీసంగతి.

---



# నెల్లూరు గుసగుసలు

## విమర్శకుడు

### సోమశిల

శంకుస్థాపన అనేది ఈ ఏడుకూడా వెనక్కుపోయింది; వచ్చేసంవత్సరమట. నాగార్జునసాగర్ వగైరాలకు అదనపు నిధులు సమకూర్చవలసిరావడంవల్ల, సోమశిలను వాయిదా వేశారట. దీన్ని దురదృష్టమనాల్నో, దరిద్రమనాల్నో, చేతకానితనమనాల్నో అర్థంకావడంలేదు. పి. బి. సెంటరు విషయంకూడా అస్తుబిస్తుగావుంది. ఎం. ఎల్. ఎ. లు, ఎం. ఎల్. సి. లు., నాయకులు నేతలని మీసాలు మెలితిప్పే మనవారికి సిగ్గుచేటైన విషయాలివి!

### లాకాలేజి

పర్మనెంటు భవనాలేని ఫండాఫీసులో 30 తేది ఉదయం సైలెంటుగా, శాస్త్రోక్తంగా లాకాలేజి ప్రారంభింపబడింది. ఆహ్వానాలేవు, అతిధులేరు; ఆడంబరాలు అర్భాటాలులేవు. గప్‌చిప్‌గా ఒక టెంకాయకొట్టి ప్రారంభోత్సవం జరిపేశారు.

ఆనాటినుండి క్లాసులు జరుగుతున్నాయి. రేయింబవళ్ళ సెషన్సుకు చెరి వందమంది విద్యార్థులున్నారు. ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసరు వి. బాలసుబ్రహ్మణ్యంగారు డిసెంబరు ఆఖరుగ్గాని, జనవరిలోగాని వస్తారట. మున్సిపల్ లెక్చరర్లు—శ్రీ వెంకోబరావు, శ్రీ రాధాకృష్ణమూర్తి, శ్రీ కృష్ణ—వున్నారు.

సీట్లు రానివారి సంఖ్య జాస్తిగావుంది. అవసరాలు సీట్లు అవకాశంకూడా వున్నట్లు లేదు.

### జిల్లాకాంగ్రెస్‌సమావేశం

జిల్లాకాంగ్రెసు తనే హుషారులోవుంది. కొత్తకరకు, సరికొత్త నిరుకుకదా! ఏక్ దమ్మున రెండు సభలు పెట్టబోతూంది. 14 తేది ఉదయం 8 గంటలకు కపాడిపాళెంలో జిల్లాకాంగ్రెసు, యువజన కాంగ్రెసు కలిసి నెహ్రూ జయంతి జరుపు

—కొరవ 6వ పేజీలో

# యువకుని హత్య

వినాయక సినిమాహాల్లో గేట్‌కీపరుగా పనిచేస్తున్న సేలం అర్ముగం (20) 4తేది రాత్రి కస్తూరిదేవి విద్యాలయంవద్ద ట్రంకురోడ్డుమీద హత్యచేయబడ్డాడు.


అర్ముగం వుండేది బ్రహ్మానందపురం అనబడే తోటిపాళెంలో. అక్కడే ఎదురుగావున్న ఒక సారాయిఅంగడి యజమాని కుమార్తెతో అతనికి ప్రేమాయణం సాగుతుండేదట. ఇద్దరిమధ్య ప్రేమలేఖలు నడుస్తుండేవట. అమ్మాయి వ్రాసివుండిన రెండు ప్రేమ లేఖలను, హత్యానంతరం అర్ముగం. కుటుంబీకులు పోలీసుకియిచ్చారట. కూడా ఇద్దరూకలిసిఅల్లాగా సినిమాలు గినిమాలకుకూడా వెళ్తుండేవారట.

కాని ఆ అమ్మాయి అక్క మొగుడు వేముల విజయకు పిల్లవ్యవహారం జొత్తుగా నచ్చేదికాదట. అర్ముగం — విజయ ఒకసారి ఘర్షణపడ్డారట. పెళ్లీడుకలిగినపిల్ల వ్యవహారం, ఖరచ్చెక్కడం బాగలేదని వాట్లపిల్ల కలుగజేసుకొని, రాజీప్రయత్నం జరిగిందట.

4 తేది రాత్రి 8-45 గంటలప్పుడు అర్ముగం ఇంట్లో భోంచేసి, సైకిల్‌మీద తిరుగా హాలుకు పోతుండినాడట. అతని తోటి అతని స్నేహితుడు ఎణా. శంకరయ్య అనే అతనుకూడా పోతుండినాడట. ఆర్. ఎల్. రెడ్డి ఇంటి సమీపానికొచ్చేసరికి, ప్యాంటు సైకిల్ చైనులో ఇరుక్కోగా. అర్ముగం మెల్లగా సైకిల్ త్రొక్కుతూనే వంగి ప్యాంటును వదిలించుకొంటుండినాడట. అంతే— వెనుకవైపునుండి విజయ వచ్చి పేనాకత్తితో అర్ముగం వీపునపొడిచి పారిపోయాడట. కత్తిపోటుకు గురియైన అర్ముగం వెంటనే ఇంటికి వెనుదిరిగిపోతూ పెట్రోల్‌బంకు కూడలివద్ద పడిపోయాడట. కూడావుండిన శంకరయ్య పోయి అతని ఇంట్లోవాళ్ళకు తెలిపి, వాళ్ళను తీసుకొచ్చాడట. అందరూ కలసి అర్ముగాన్ని ఆస్పత్రికి తీసుకపోయి చేర్పారట. రాత్రి 10-20 కి కాబోలు అతను చనిపోయాడు. పోస్టుమార్టెమ్ జరిగేవరకు వీపులో కత్తి అట్లనే వుణ్ణిందట.

ఈ సందర్భంలో విజయ అప్పటికప్పుడే అరెస్టుగావింపబడినాడు. డి. ఎస్. పి. శ్రీ ఆచార్య వగైరా పోలీస్ సిబ్బంది సకాలంలో చాల చురుగ్గా శ్రద్ధగా చర్యలు తీసుకున్నట్లుంది. హంతకుడుగా పేర్కొనబడుతున్న విజయ ఒకరిటైర్డుకానిస్టేబుల్ కుమారుడట.

## ఆత్మకూరులో ఆనం మంత్రి



5 తేది ఆత్మకూరుసభలో ప్రశ్నాతరంగిణిలో మంత్రి ఆనం వెంకటరెడ్డి ఉపన్యాసం. చిత్రంలో సమితి ప్రెసిడెంటు సి. వి. కృష్ణారెడ్డి, ఎం. ఎల్. ఎ. శ్రీహరినాయుడు, ఎం. వి. కామాక్షయ్య, సర్పంచ్ యానాదిరెడ్డి వున్నారు.


## వెంటనే అమ్మబడును

నెల్లూరులో కొన్నలగడ్డవారి వీధిలో డబుల్ సినిమాథియేటర్ ప్రక్కన ప్రస్తుతం మంచి హోటల్ బాడుగకు వుంటున్న ఇల్లు అమ్మకమునకు సిద్ధముగా వున్నది. అనుకూలమైన ధరకు అమ్మబడును.

వివరములకు

వి. నాగేశ్వరరావు బి. ఎస్‌సి (Ag)
C/o శ్రీ పి. వి. సుబ్బారావు, బి. ఎ.
21, కొన్నలగడ్డవారివీధి — నెల్లూరు.


ఒంగోలు డి ము కోర్టులో

ఎస్. సి. నెం. 219/74

బి. యల్. టి. డి. కంపెని —వాది.

తోటపల్లి రామయ్య, సన్‌ఆఫ్ కోటయ్య, కొత్తూరు. —ప్రతివాది.

వాది కంపెనివారికి రావలసిన బాకి రాబట్టుకొనుటకు నీమీద దావా చేయగా కోర్టువారు తే 30-11-74 ది ఉదయం 10 గంటలకు వాయిదా వేసినారు. ఆరోజు కోర్టుకు హాజరై ఆక్షేపణలు మనవిచేసుకొనేది. లేనియెడల పరోక్షముగా తీర్మానించబడును.

—పి. శ్రీనివాసమూర్తిగారు, వాది అడ్వకేటు

బనగానపల్లె డి. ము. కోర్టులో

ఒ ఎస్ నెం 308/74

గడుగు క్రిష్ణమూర్తి —వాది

మిన్ సికారి ఖాదర్ మోదీన్ —ప్రతివాది.

మిన్ సికారి ఖాదర్‌మోదీన్, S/O— దాదన్ సాహెబ్, భానుముక్కల గ్రామం, బనగానపల్లె సబ్‌తాలూకా గారికి—

ప్రతివాదిపైన వాది ప్రాంసరినోటు బాబతు రూ 3211-00 లకు పై దావాను దాఖలుచేసినాడు. గనుక ప్రతివాది తే 20-11-74 దిన పగలు 11 గంటలకు పై కోర్టువారియెదుటహాజరై, నీకు ఏమైన ఆక్షేపణలు వున్నయెడల తెల్పుకోవలెను. లేనంతట నిన్ను ఎక్సుపార్టీ చేయబడుననే సంగతి ఇందువల్ల తెల్పడమైనది.

—యేరాశి రామమోహనరెడ్డి. వాది అడ్వకేటు.




## వివాహమునకు—ముందు—వెనుక
## పోయినయవ్వనమును తిరుగా పొందండి!

శీఘ్రస్ఖలనం, పలుచనైన వీర్యం, పురుషత్వంలేమి, ఇంద్రియ బలహీనత, బాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్ఖలిత శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలితం మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైనతర్వాత నిరుత్సాహం కలుగుట ఇటువంటి గుణములుగలవారు శృంగార రహస్యనిపుణులైన డా. సూరజ్ చౌదరిగారిని సంప్రదించండి.

సూరజ్‌చౌదరి డిస్పెన్సరి కో-ఆపరేటివ్‌బ్యాంకు ఎదుట, (మదీనా వాచికంపెని ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు

FROM TODAY

ON ALL

*Gwalior Fabrics*

# 10%

*Seasonal Discount*

**TERENESHO**
TRUNK ROAD,
NELLORE

మన్నికకు! ★ పొదుపుకు!

# నిర్మల

# [Nirmill]

## రబ్బరు బెల్టులనే వాడండి

డీలర్లు

## సాధు నారాయణరావు అండ్ కో.,

సంతపేట - నెల్లూరు

ఫోన్ నెం : 929

రైసుమిల్లు సామానులు, బాల్‌బేరింగులు, రబ్బరుబెల్టులు విక్రేతలు

## నెల్లూరుముచ్చట్లు

(6ఎ పేజీ తరువాయి)

చాయలు కీయటం దివ్యుతారట. మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డికూడా పాల్గొంటారట.

13 ఉదయం 9 గంటలకు స్టోన్‌హౌస్ పేట-క్లాత్ మర్చెంట్స్ అసోసియేషన్ భవనంలో (పిల్లల ఆస్పత్రికి ఎదురు) జి.కాం. సర్వసభ్య సమావేశం జరుగుతుందట. సభ్యులేగాక, జిల్లాలోని ఎం.ఎల్.ఎ.లు., ఎం.ఎల్.సి. లు, ఎం.పి. లు కూడా ఎక్స్ అఫిషియోసభ్యులుగా పాల్గొనవల్సిందిగా జి. కాం. అధ్యక్షుడు శ్రీ ఆనం భక్తవత్సల రెడ్డి పిలుస్తున్నాడు. అందరూకలిసి జిల్లా కాంగ్రెసు భవనాన్ని ఏదోఒకగతి బట్టిం చండయ్యా!

19 తేది ఇందిరమ్మ జన్మదినం మరచి పోయినట్లుందే జిల్లాకాంగ్రెసు!

### ఉమా ఇన్వెస్ట్‌మెంట్స్ మూత!

వేగము తడా కాలోపశాల..గా విస్తరిల్లిన ఉమా ఇన్వెస్టుమెంట్స్ అనే చిట్ ఫండు సంస్థ ఇటీవల హఠాత్తుగా మూత పడింది. నెల్లూరులో దీని బ్రాంచ్ రెండేళ్ళ క్రితం కార్యాలు ప్రారంభించబడింది. జిల్లా కోర్టు ఎదుట ఆఫీసు.

మూతకు కారణం బొంబై హైకోర్టు ఆర్డరట. ఆ ఆర్డరేమిటో తెలియరాలేదు కాని, భద్రతకోసం ఆఫీసు రికార్డు వగైరాలు పోలీసు స్వాధీనం చేసుకోవాలని ఉత్తరువట. ఆ మేరకు నెల్లూరు బ్రాంచ్ ఆఫీసు రికార్డుకూడా పోలీసు పరమైంది.

ఈ చిట్‌ఫండులో చాలామంది చేరి వున్నారు. వ్యాపారం లక్షలమీద వున్నట్లుంది. చాలామంది లబోదిబో మంటున్నారు. మొత్తమ్మీద ఈసంస్థ వ్యవహారాలు అంత సవ్యంగా లేవంటారు.

హైకోర్టు ఆర్డరేమిటో తెలిస్తేగాని డబ్బు కట్టినవాళ్లగతేమిటో తెలియదు. వేచి చూడాల్సిందే!

### ప్రమోషన్

ఎండోమెంటుశాఖలో అసిస్టెంటు కమిషనర్‌గావుండిన నెల్లూరీయుడు శ్రీ పి సీతారామయ్య డిప్యూటీ కమిషనర్‌గా ప్రమోషన్ పొందారట. సీతారామయ్య ప్రస్తుతం అన్నవరం సత్యనారాయణ స్వామిని సేవిస్తున్నారు.

సీతారామయ్య దేవాలయశాఖలో పెద్ద మనిషిగా పేరుతెచ్చుకున్న అధికారి. అభినందనలు.

### స్టాంపుల అమ్మకకేంద్రం

జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసులో డిపార్టుమెంటల్‌గా కొత్తగా నెలకొల్పబడిన స్టాంపుల విక్రయకేంద్రానికి జిల్లాజడ్జి శ్రీ బి. ఎల్. ఎన్. రెడ్డి 1 తేది ప్రారంభోత్సవం జరిపారు. ఇక్కడ అన్నిరకాల స్టాంపులు దొరుకుతాయి.

జిల్లా ట్రెజరీ ఆఫీసరు శ్రీ పి రామేశ్వరరావు అధ్యక్షించిన సభలో, జిల్లాజడ్జి గారు మాట్లాడుతూ, ఈ విక్రయకేంద్రాల వల్ల వ్యయువేటు స్టాంపువెండర్లుచేసే అక్రమాలకు ఆస్కారంలేకుండా పోతుందని, ఈ కేంద్రాలను ప్రయోగాత్మకంగా కాకుండా, శాశ్వతీకరించాలని సూచించారు.

### స్పిన్నింగ్ మిల్లు మూత!

కోఆపరేటివ్ స్పిన్నింగుమిల్లు 31 తేది మూతపడింది. మిల్లుకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందట. రిపేరు చేసేవాళ్ళు ఇక్కడెవరూలేరు; కేరళలో ఆర్డేరు పంపించివున్నారు. ఇంకో వారం రోజుల్లో రావచ్చు; పనిప్రారంభం కావచ్చు.

మిల్లు మూతపడినప్పట్నుంచి కార్మికులకు లేఆఫ్ ఇచ్చి, సగంజీతం ఇస్తున్నారు. దాదాపు 400 మంది కార్మికులున్నారు. తమతప్పులేనిదానికి శిక్ష అనుభవిస్తున్నారన్నమాట! అన్యాయం!

### రైళ్లఆపి నిరసన

రైలంధ్ర ఉద్యమంలో, బొగ్గు కొరతలో, గూడూరు – రేణిగుంటమధ్య రద్దు చేయబడిన రైళ్ళు వినకుండా పునరుద్ధరించబడనందున, జయంపు యూత్ కల్చరల్ సొసైటీవారు జయంతి జనత, తిరుమల ఎక్స్‌ప్రెస్ రైళ్ళను అర్ధగంటసేపు నిలిపేసి తమ నిరసనను తెలియజేశారట. ప్రస్తుతం ప్రభుత్వానికి, అధికార్లకు అర్థమయ్యే భాష ఇదే!

### ఏట్లో శవాలు

జాలైలో పెన్నలోవుండిన రెండుశవాలకు సంబంధించి, హత్యకాదని, ఆత్మహత్యని పోలీస్ నిర్ధారణకు వచ్చింది. వీరు నోట్లమార్పిడి వ్యవహారంలో మోసపోయి, అప్పులపాలైనవారుగా వుంటారని అనుమానిస్తున్నది. వీరిలో ఒకరిది కందుకూరు తాలూకా, మరొకరిదిమార్కాపురంతాలూకా అని అనుకొంటున్నారు. వీరి చావుసంగతి తెలిసికూడా వాళ్ళబంధువులు గమ్మునుండి పోయారంటారు. ఇక కేసేముంది?

---

తెనాలి డి. ము. కోర్టులో

ఓ. ఎస్. 339/74

ది తెనాలి మునిసిపల్ కౌన్సిల్, రెప్రెజెంటెడ్ బై కమీషనర్. –ప్లెయింటిఫ్.

1) పిల్లలమర్రి వెంకటరమణ, 2) పిల్లలమర్రి లక్ష్మీకాంతం, 3) పీసపాటి మహాలక్ష్మి, 4) యామని పార్వతి, 5) పి. బాలసరస్వతి. –ప్రతివాదులు.

ఈ నెంబరులో 1, 3, 4, 5 ప్రతివాదులకు నోటీసునిమిత్తం తే 13-12-74 దికి వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 11 గంటలకు పై కోర్టువారియెదుట హాజరయి తమకుగల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల తమ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలకముగా తెలియచేయడమైనది.

—ఆలపాటి ధర్మారావు,
వాది అడ్వకేటు.


నమ్మికకు, నాణ్యతకు మైలేజికి

నూటికి నూరుపాళ్ళు గ్యారంటీ!

**నెల్లూరు రిట్రెడింగ్ కంపెని**

ఫ్యాక్టరీ : పాలిటెక్నిక్ ఎదురుగా, నెల్లూరు

( ఫోను : కోవూరు 94 )

షోరూమ్ : పొగతోట, నెల్లూరు

( ఫోను : 293 )

నెల్లూరులో శాస్త్రీయంగా రిట్రెడ్ చేయు ఏకైక సంస్థ!



**గ్యారంటీ చికిత్స**

నపుంసకత్వము, నరములబలహీనత, అంగము చిన్నదై బిగితగ్గిపోవుట, శీఘ్రస్ఖలనము, స్వప్నస్ఖలనము, హస్తప్రయోగం, శుక్లనష్టము, సుఖవ్యాధులు, మేహమువలన సంభవించిన ధాతునష్టము, ధాతుపుష్టికి, మానసిక వ్యాధులకు అనుభవసిద్ధమైన శాస్త్రీయ చికిత్స.

ఆధునిక యంత్రపరికరములతో ప్రత్యేక చికిత్స!

—పోస్టుద్వారాకూడ చికిత్స చేయబడును—

డా॥ Md. కరీముల్లా, (సెక్సు స్పెషలిస్టు)

రంగనాయకులపేట - (జనకడొంక) - నెల్లూరు - 524001.

6 సంవత్సరముల బాలురనుండి 60 సంవత్సరముల వృద్ధులవరకు అన్నివయసులవారు అన్నివేళలయందు వాడదగినవి

అధికమైన విటమిన్లు, ప్రొటీన్లు కలిగిన

★

రవీ బేకరీ వారి

బ్రెడ్‌లు, సీబన్నులు, కేకులు, బిస్కెట్లు

★

తయారుచేయువారు

**రవి బేకరి**

బాలాజీనగర్ :: నెల్లూరు-2

for Better Painting

SELECT

**Allied Paints**

Our Famous and Popular 7 HILLS STARS

are your better choices

**ALLIED PAINTS**

TRUNK ROAD – NELLORE

దీపావళిపండుగ సందర్భమున

మా ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు

శుభాకాంక్షలతో

మీ

**స్వదేశీ ఖాదీ భాండార్**

(ఆంధ్ర బ్యాంకు ప్రక్కన) ఫోన్ : 308

ట్రంకురోడ్డు నెల్లూరు

9-11-74 నుండి 15-11-74 వరకు

1 రూ 10 పై. రిబేటు

పొందూరు షర్టింగులు, పేటు ధోవతులు, శిల్కులు విక్రేతలు.

# శివారెడ్డి పద్యాలు

### ఆత్మకూరు పర్యటన

నమితి ఆత్మకూరు సామ్రాట్టు కిష్టన్న
రమ్మనంటె పోయిన రాష్ట్రమంత్రి
వెంకురెడ్డితోటి, వేరే విమానంలో
వక్కసీట్లో, నలిగి వచ్చెనైన!

ఎన్నికల్లో మునుపు ఏలొయ్యేటిగొచ్చ
వల్లెపల్లె లారి పైనయెక్కి
ఆత్మకూరుకీరు ఆనాటి కీనాటి
కెంత మార్పు చేటి కొంత కొంత!

తెరచేసినాడు తెలిగ్గ వెంకన్న
మంత్రి నగర మంత్రతంత్రములను
ఆత్మకూరి సభలో, అది మీకు ఒక్కర్ల
పాలకులకు, జిల్ల పాలికలకు!

ముక్కాలువాసి పాయిబు
లక్కడ, ఆ వూరిపేరు అనుమసముద్రమ్
మ్రొక్కారు మంత్రిగారికి
అక్కడ సాంబ్రాణికడ్డిలగరొత్తుల్తో!

దర్గా ఒర్సులేదు దర్గాకు వెళ్ళాము
అవి మా రథాన్ని, ఆ మసీదు
చుట్టుతిరిగినాము, కొట్టారా టెంకాయ?
మీరు చెప్పుల్ల తేరకొస్తె!

గొట్టదీర్చినాడు పొట్టేలు మాంసంతో
బిట్టమారు; ప్రెస్సు పేదదీర్చె
బిల్లకూరు; థాంక్సు చెప్పాల్ల వల్లెద
మీకు; వస్త యింక నాకు సెలవు!

### ఇనమడుగు బల్లమ్మ

తరతరాల జన్మతావమ్మ హరియిస్త
అన్నపూర్ణ, కాళి, ఆదిశక్తి,
తల్లికల్పవల్లి బల్లమ్మ దార్శిత
వల్లెవేస్త కాలమెల్లదోస్త.

మాట్లాడె దైవానివి
ఎట్లాగో నిన్ను జేరుకొంతకు మున్నే
పొట్టబడి కవిని, నా యు
క్కట్లను తోడ్రోలి కరుణగావుముతల్లి!

సత్యాగలిగిన తల్లిరి,
మెత్తనిహృదయమ్మునిది, మేటిని నువు లో
కొత్తర చరితవు, యీ వు
న్మత్తునిదయజూడు నివెమార్గము నేడూ!

ఆస్తిపాస్తులంటె ఆపేక్ష, రసపిచ్చి
గొడ్డుగోద భార్య బిడ్డలంటె,
ఆశ పదవులంటె, అరుదైనమందిచ్చి
బాగుచెయ్యియీ జిల్ల బల్లమాంబ!

### డి. కె. డబ్ల్యు కాలేజీ స్పోట్సు

ఫోటుదేను ఆటపోటీలు కాలేజి
గ్రౌండుబట్ట ఆడగాంగి తంత్రి!
ఎన్ని వేలు ఇర్సొ ఏమొ, వేగంగారు
తలచుకుంటె వెనక్కు తగ్గదేల!

పైకిమెగురుతుంటె పక్షుల్ల, పాముల్ల
ప్రాకుతుంటె క్రిందపడుతుతేస్తు,
సొక్కిసోలుచుంటె ముక్కలైపోయింది
కరిగిపోయింది కవిహృదయము

చిందువేసెమొన్న విడ్కోలుసమయంలో
వల్లెటూరికవికి పాటపాడి
చెల్లి జానకమ్మ, తల్లి సుబరత్నమ్మ
గేయువల్లి యెంతొహాయిగూర్చె

నర్తించింది భరతనాట్యము
అచ్చము బంగారుబొమ్మ అమ్మాయినరో
మెచ్చా, నీకు జహారాకృతి
మచ్చునకొక వద్దెయిస్త మల్లివస్తా.

—

## మునిసిపల్ ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

అడిగేదెవరు? అడిగినా వినేదెవరు? స్పెషల్ ఆఫీసర్ల హయాంలో పరిపాలన సమర్థవంతంగా జరిగినా, సౌకర్యాలు పెరిగినా, ఫరవాలేదు; వాళ్ళే కొంతకాలం వుంటే మునిగిపోదముకోవచ్చు. ఆఫీసర్ల పాలన అనధికార్ల పాలనకంటే అధ్వాన్నమైనపుడు, అవినీతి మయమైనప్పుడు, దోపిడిగా తయారైనపుడు, పరిస్థితి గోతులుగా గుంటలుగా, గలీజుగా గబ్బుగా మారిపోయినపుడు—ఆఫీసర్ల కొనసాగింపును కోరుకోవడం ఎట్లా? నెల్లూరుసంగతిచూస్తే ఒక స్పెషల్ ఆఫీసరు పాలనకంటే, కౌన్సిల్ పరిపాలన లక్షరెట్లు మేలనిపించింది. అనధికార్లు ఆందోళనలకు జంకుతారు; ఆఫీసర్లు పైన ఎవరో ఒకరి అండ చూచుకొని, నిర్భయంగా వ్యవహరిస్తారు. నెల్లూరు మునిసిపాలిటీ సంవత్సరంపాటు స్పెషల్ ఆఫీసరు లేకుండా, ఇంజనీరుగారి ఇన్‌చార్జిలో వున్నది. ఆయన ఆడింది ఆటగా, పాడింది పాటగా సాగిపోయింది పరిపాలన. ఏమయ్యా ఈయన తీరు అని విచారిస్తే, హైదరాబాదులో ఏదో అండ! టవున్లన్నీ మురికికూపాలుగా వున్నాయి. ఇంకాకూడా ఎన్నికలను వాయిదా వేయడమంటే, పట్టణవాసులను శాపగ్రస్తులుగా వుంచడమే అవుతుంది.

" " "

మునిసిపల్ ఎన్నికల వాయిదా విషయం ప్రస్తావించి—నెల్లూరులో ఒక నాయకుడన్నాడు: ఇది ఒకవిధంగా మంచిదే అయింది. స్వంతపనులున్నాయి. ఎలక్షన్ గొడవలేకుండా ఆ పనులు పూర్తిచేసుకోవచ్చు అన్నాడాయన. ఆ పరిస్థితులో ఎవరైనా అనేమాట అదేగదా!

నెల్లూరులో వాయిదా కె. వి. ఆర్ వర్గానికి తీవ్రమైన నిరుత్సాహాన్ని కల్గిస్తుంది. ఏమంటె ఆయన కొత్తగా దిగుతున్నాడు, మంది మార్బలం మాటి రణభేరికూడా మ్రోగించాడు. ఆ శబ్దమైనా అణగకముందే వాయిదా అంటే నిరుత్సాహమేగదా! సి.సి సుబ్బరాయుడుగారు ఒకప్రకటనచంపారు—కె. వి ఆర్. వారి అనుచరవర్గంతో పరస్పరము సహకరించి పనిచేయుటకు నిశ్చయించుకున్నామని తెలియచేయుటకు సంతసించుచున్నాను. ఇందులో వ్యక్తిగత ద్వేషములకుతావులేదనికూడా తెలియజేయుచున్నాను—అని వ్రాస్తున్నాడాయన. సంతసం దేనికో? ఈ వ్యాకటన అవసరం ఏమిటో? ఏదో కథ. మనకు తెలియదు!

ఎన్నికల వాయిదా అనం వాళ్ళకు లాభమా? మంత్రిత్వపు వేడిలో జరిగిపోయివుంటేనే లాభమేమో!

నెల్లూరు టవున్ జనసంఘం శ్రీ టి. వరంధామరెడ్డి అధ్యక్షతన సమావేశమై 20 వార్డులకు పార్టీ అభ్యర్థులను పెట్టుటకు తీర్మానించిందట.

ఇంకేమీ విశేషాలులేవు. ఇక ఆరునెలల వరకు మునిసిపల్ ఎలక్షన్ వార్తలకు సెలవు!

—

## మేము—మీరు

(2వ పేజీ తరువాయి)

చెప్పినమాటను ముఖ్యమంత్రి నమ్ముతేస్తాడా?

జిల్లానాయకులు ఉదాసీనభావంతో వుండక, నెల్లూరికి పి. టి. సెంటరుసాధించే వరకు విశ్రమించరని ఆశిస్తున్నాను.

నెల్లూరు —ఎ. వి. శేషగిరిరావు

—


## హరికథలు చెప్పబడును



పలుప్రాంతాలలో పలువురి
ప్రశంసలు పొందిన
కుమారి
**టి. సి. లక్ష్మీరాజ్యం**
భాగవతారిణి
మధురగాయని, గానకోకిల
తారాసిస్టర్సు
**బుర్రకథ దళం**
లింగసముద్రం
నవాబుపేట — నెల్లూరు-2

Going to visit a

**VIP?**

★★
★

Here is a sweet present

**Manju Pure Ghee**
**SWEETS**

## దీపావళికి
మా
## శుభాకాంక్షలు

★

ప్రతిఒక్కరు రోజుకు ఒకపూట మా స్పెషల్ మిల్కు రొట్టెలు, కష్టర్డు బన్నులు ఆరగించి నేటి క్లిష్టపరిస్థితులను ఎదుర్కోండి. చలి కాలములో ఆరోగ్యముగాగూడ వుండును.

★

తమ శ్రేయోభిలాషులు

**పూర్ణా బ్రెడ్**
**మాన్యుఫ్యాక్చరింగ్ కంపెని**
**సుబేదారు పేట - నెల్లూరు**

ఆదా చేయండి!

## మఫత్‌లాల్
## రిడక్షన్ సేల్సు
## 25% వరకు

ప్రజలారా!

మఫత్‌లాల్ గ్రూప్ మిల్సువారు దీపావళి సందర్భంగా అన్నివస్త్రములపై పైవిధముగా రిడక్షన్ యిచ్చుచున్నారు. ఈ రోజే మీకుకావలసిన వస్త్రములు తీసుకొని మీడబ్బును ఆదాచేసుకొనండి. అలసించిన అకాశంగము స్టాకు వున్నంతవరకుమాత్రమే!

**మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు**
అప్రూవ్డ్ రిటైల్ క్లాత్ షో రూమ్
**ట్రంకురోడ్డు - నెల్లూరు.**
— ఇట్లు —
అనుమతిపొందిన, మీ అభిమాన
**తొండెపు బ్రదర్సు.**
ఫోన్లు: ఆఫీసు: 999, రెసిడెన్సు: 606.

దీపావళి మీకందరకు ఆనందదాయకము
అభ్యుదయప్రదము కావాలని మా ఆకాంక్ష

# శ్రీ బృందావన్ హోటల్

నాంపల్లి స్టేషన్ రోడ్డు హైదరాబాదు 500001

GRAMS:
'BRINDAVAN'

ఫోన్లు: 44581 (5 లైన్లు)
40176 (3 లైన్లు)



దీపావళి సందర్భమున

గొప్ప అవకాశం త్వరపడండి

అన్ని రకముల డి.సి.యం. వస్త్రములపై

## 10% తగ్గింపు

2-11-74 నుండి 30-11-74 తేది
వరకు మాత్రమే

టెరికాట్ సూటింగ్స్, షర్టింగ్స్, అందమైన చీరలు,
టవల్సు, కాటన్‌కోటింగ్స్, షర్టింగ్స్, డ్రెస్
మెటీరియల్స్ ఎన్నోరకములు గలవు

## డి. సి. యం. షో రూం

ట్రంకురోడ్డు — నెల్లూరు

Phone : 1204



JIYAJEE FABRICS

దీపావళి సందర్భమున

ప్రత్యేక తగ్గింపు
1-11-74 నుండి 30-11-74 వరకు
అన్నిరకముల వస్త్రములపై

## 10% తగ్గింపు

జియాజీ సూటింగ్స్, షర్టింగుస్, డ్రస్ మెటీరియల్స్
అధునాతనమైన చీరలు ఎన్నోరకములుగలవు

## జియాజీ సూటింగ్

టియారా (స్త్రీల ప్రత్యేక సెక్షన్)

ట్రంకురోడ్డు - నెల్లూరు.

Phone: 1204


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P